క్లుప్తంగా

ధాన్యానికి గిట్టుబాటు ధర పొందండి



పుట్లగట్లగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హబీబ్ బాషా

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని పుట్ల గట్లగూడెం, గురవాయిగూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా సందర్శించారు. కొనుగోలు ప్రక్రియలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ద్వారా ధాన్యాన్ని విక్రయించుకుని గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కేఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకులు పీజీ బుజ్జిబాబు, మండల వ్యవసాయాధికారి కేవీ ఎస్ పోశారావు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొంటాం

కొయ్యలగూడెం: రైతుల వద్ద ఉన్న ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ హబీబ్ బాషా పేర్కొన్నారు. కొయ్యలగూడెం, గవరవరంలలో ఆయన ఏడీఏ పి.బుజ్జిబాబు, ఏఓ జె.చెన్నకేశవులుతో కలిసి పర్యటించారు. అన్నపూర్ణ రైస్ మిల్లు, గవరవరం ఆర్‌బీకే సెంటర్‌ను సందర్శించారు. రైతులతో మాట్లాడారు. సంచులను సమృద్ధిగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించుకోవాలి సూచించారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.1.01 లక్షల విరాళం



బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విజయవాడకు చెందిన కమడి శ్రీనివాస్ శుక్రవారం రూ.1,01,116 విరాళంగా అందజేశారు. ఆయన కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దాతకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

వాహనాల తనిఖీ



వాహనాల తనిఖీ చేస్తున్న పోలీసులు

కొయ్యలగూడెం: ఎన్నికల సమీపిస్తుండడంతో అధికారులు వాహనాల తనిఖీ తీవ్రతరం చేశారు. శుక్రవారం స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్డులోని ఏఎంసీ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపైనా, తాడేపల్లిగూడెం రోడ్డు, పోలవరం రోడ్లలో వాహనాల తనిఖీ చేశారు. ఏ విధమైన సొత్తును స్వాధీనం చేసుకోలేదని ఎస్సై జీజే విష్ణువర్ధన్ తెలిపారు.

వలంటీర్ల రాజీనామా



సరిపల్లిలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు

కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండలంలో 403 వలంటీర్లకు ఇప్పటి వరకు నాటికి 243 మంది రాజీనామా చేశారని ఎంపీడీఓ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం బోడిగుడెం, మంగపతిదేవిపేట, పరింపుడి, సరిపల్లి గ్రామాలకు చెందిన 28 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలను అందించారని చెప్పారు.

- **చింతలపూడి** : మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన 25 మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను శుక్రవారం ఎంపీడీఓ చిన రాటాలుకు అందజేశారు.
- **ద్వారకాతిరుమల:** ఐఎస్ జగన్నాథపురం పంచాయతీ ఐఎస్ రామానుజపురంలో వలంటీర్లు కస్తూరి ప్రసన్న, పోతునూరి నరేంద్ర, నీలపాల శ్రీను, మల్లాది స్వామి, మనెల్లి నరసింహారావు, బోడ నాగేంద్రలు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి గౌతమికి అందజేశారు.

బ్యాంకులు కిటకిట

పోలవరం రూరల్ / కామవరపుకోట : పింఛన్‌దారులతో బ్యాంకులు కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం బ్యాంకులు తెరవకుండానే బ్యాంకుల వద్ద వారు పడిగాపులు కాశారు.

జగన్ పాలనే కోరుకుంటున్నాం



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దయవల్ల ఇంటికే వచ్చి వలంటీర్లు పింఛను ఇచ్చేవారు. టీడీపీ నాయకుల కుతంత్రాల వల్ల గత మూడు రోజుల నుంచి పింఛన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. ఇలాంటి, దుస్థితి కల్పించిన టీడీపీ పాలన మాకొద్దు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలి.

– నల్లమోతుల రామాంజియ్య, తాడిచర్ల గ్రామం, కామవరపుకోట మండలం

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

వైఎస్సార్ సీపీ అభ్యర్థులు సునీల్ కుమార్, విజయరాజు

లింగపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డితోనే మరింత సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. శుక్రవారం లింగపాలెం గ్రామంలో పార్టీ నేత బీవీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో అభ్యర్థులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ములగలంపాడులో సర్పంచ్ ఇనుగంటి రాజేష్, రంగాపురంలో సొసైటీ చైర్మన్ రెడ్డిన శ్రీను ఆధ్వర్యంలో విజయరాజు ఎన్నికల ప్రచారం చేశారు. రంగాపురం, ములగలంపాడు, లింగపాలెం గ్రామాల్లో ప్రజలు, మహిళలు విజయరాజుకు, సునీల్ కుమార్‌కు హరతులు ఇచ్చి, బాణసంచాకాల్చుతూ, తీన్‌మారుతో ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు విజయరాజు, సునీల్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రజాప్రభుత్వాన్ని మరో సారి స్వాగతించాలని కోరారు. అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందించిన వైఎస్ జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలని అన్నారు. ప్రజా శ్రేయస్సును గుర్తించిన వ్యక్తి జగన్ మాత్రమే అని కొనియడారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మండలపు సాయిబాబు, జెడ్పీటీసీ వడ్లాని మరినాథ్‌రాజు, సర్పంచ్‌లు తగరం హేమలత, చలగుల్ల రవిబాబు, తాడేపల్లి శాంతరావు, డి.రవీంద్ర, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మండల అధ్యక్షులు కొఠారి మోహన్, ముఖ్య నేత ముసునూరి వెంకటేశ్వరరావు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, మండల బూత్ కన్వీనర్ ఉప్పలపాటి గోపి, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, నాయకులు బి.ప్రభాకరెడ్డి, పి.వేమనరెడ్డి, ఇనుగంటి సతీష్, మందలపు నరసింహారావు, కొత్తూరి రమేష్, చెలికాని చిట్టియ్య, కర్లపూడి ఆనంద్, కోటగిరి హరీష్, ధీరాజ్, ఎం సుమన్, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంపేటలో కేవీఆర్ మార్నింగ్ వాక్

చింతలపూడి : స్థానిక సుప్రీంపేటలో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంభం విజయరాజు శుక్రవారం వాకింగ్ విత్ కేవీఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని విజయరాజు దృష్టికి కాలనీ వాసులు తీసుకొచ్చారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తానని వారికి కేవీఆర్ హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికీ పథకాల లబ్ధి చేకూర్చిన జగన్‌కు ఓటు వేసి మరోసారి సీఎంను చేసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

ప్రగడవరం, జార్జిపేట గ్రామాల్లో ప్రచారం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కె.సునీల్ కుమార్ యాదవ్, కంభం విజయరాజుల విజ యం కోరుతూ ప్రగడవరం, జార్జిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రగడవరంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, సొసైటీ చైర్మన్ అలవాల బాబు, నాయకులు గోలి రామకృష్ణారెడ్డి, చండీప్రియ, జి. రాంబాబు, శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జార్జిపేట లో సర్పంచ్ టి.భూపతి, ఉప సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, చిట్టిబాబు, ఎంపీటీసీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



లింగపాలెం : రంగాపురం - ములగలంపాడు సెంటర్‌లో ప్రచారం చేస్తున్న విజయరాజు

స్టార్ క్యాంపెయినర్లుగా ముస్లింలు

చింతలపూడి : వైఎస్సార్ సీపీ హయాంలోనే మైనార్టీలకు రక్షణ ఉంటుందని, అందుకే జగనన్నను మళ్లీ గెలిపించుకోవడానికి మేము సైతం సిద్ధం అంటూ ముస్లింలు ప్రతిజ్ఞ చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మద్దతుగా వారు స్వచ్ఛందంగా చింతలపూడిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ముమ్మరంగా వైఎస్సార్ సీపీ ప్రచారం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం 24, 27వ వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అభ్యర్థులు కంభం విజయరాజు, కారుమూరి సునీల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు మాటలు నమ్మొద్దని ఓటర్లను కోరారు. నిజాయితీ, నిబద్ధతతో పాలన అందిస్తున్న సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ, ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, మండవల్లి విజయసారథి, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాస్, మేడవరపు విద్యాసాగర్, బత్తిన చిన్న, కౌన్సిలర్‌లు దొంతు మాధవ్, నేత్రు సుబ్బలక్ష్మి, ఎల్వీఆర్, కనుమూరి లావణ్య, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, సంకు సురేష్, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, నాయకులు గెద్దాడ శ్రీను, చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, భావన రుషి, మహ్మద్ హఫీజ్, కె.ప్రకాష్, షేక్ అమీర్, తల్లాడ శ్రీను, పంది రాజా, కంచర్ల విష్ణు, పెసరగంటి త్రిమూర్తులు, కాసర్ శేషారెడ్డి, తాడేపల్లి ఉమాదేవి రామారావు, వీరవల్లి సోమేశ్వరరావు, తల్లాడ సంజయ్, చిట్లూరి సర్వేశ్వరరావు, మాచవరపు నాగేంద్ర, మల్లవరపు నాగపోసు, చలపతి నాగు, కళ్యాణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే పేదల అభివృద్ధి

కామవరపుకోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతోనే పేదల అభివృద్ధి సాధ్యమైందని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం కామవరపుకోట పంచాయతీ పాతూరులో ఆమె గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మరింత అభివృద్ధిని సాధించాలన్నా, ప్రజలకు మేలు జరగాలన్న జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓట్లేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, సర్పంచ్ కర్రిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడురి రంగబాబు, సొసైటీ చైర్మన్ సాయన్న కనకరాజు, తమ్మిశెట్టి గిరిజ, బొల్లు వెంకట సత్యానారాయణ, చిక్కాళ్ల శ్రీను, మేడంకి పద్మ, పాలిమెట్ల ప్రశాంత్, ఎస్‌కే కరిముల్లా, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, అప్పారావు, మెరుగు బాబురావు, బందెల చిట్టిబాబు, మానుకొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడి : సుప్రీంపేటలో సమస్యలు తెలుసుకుంటున్న కేవీఆర్



చింతలపూడి : ప్రచారం చేస్తున్న ముస్లిం మైనారిటీలు



జంగారెడ్డిగూడెం: ప్రచారం చేస్తున్న నాయకులు



కామవరపుకోట : పాతూరులో ప్రచారం చేస్తున్న శ్రేణులు

జగన్‌తోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం

టి.నరసాపురం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం ద్వారా న్యాయం చేశారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. టి.నరసాపురం మండలం సింగరాయపాలెం, వల్లంపట్ల, సాయంపాలెం, మల్లుకుంట బొర్రంపాలెం, వీరభద్రవరం గ్రామాల్లో శుక్రవారం వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేసి పోలవరం ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మి, ఎంపీ అభ్యర్థి కావూరి సునీల్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో చేయగలిగే మేనిఫెస్టో ద్వారా హామీ ఇచ్చారని వివరించారు. చంద్రబాబు ఇచ్చే బూటకపు, సాధ్యంకాని వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ప్రచారంలో మోటార్ సైకిల్‌తో ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మిలకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. హారతులు, పూలమాలలతో స్వాగతించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు, వాసిరెడ్డి మధు, మాజీ ఎంపీపీ కొత ప్రకాష్‌బాబు, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ తుమ్మూరి మాధవీలత, దాసరి రాంబాబు, పెండ్యాల అభిషేక్, మొరవనేని అనిల్, పి.మల్లిబాబు, ఉమ్మడి తేజ, యర్రా గంగాధరరావు, బొంతు అంజిబాబు, బోళ్ల రంగారావు, చిక్కాల దుర్గాప్రసాద్, దేవరపల్లి ముత్తయ్య, కన్నం సర్వేశ్వరరావు పాల్గొన్నారు.



టి.నరసాపురం : సింగరాయపాలెంలో ఎమ్మెల్యే బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మిలను సత్కరిస్తున్న జెడ్పీటీసీ సూరిబాబు, నాయకులు



గూటాల : ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

గూటాలలో ఎన్నికల ప్రచారం

పోలవరం రూరల్: వైఎస్సార్ సీపీ పోలవరం ఎమ్మెల్యే, ఏలూరు ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్‌కుమార్‌ల గెలుపు కోరుతూ శుక్రవారం పోలవరం మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేయాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసుకొనేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, కొత్తపట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, గూటాల సొసైటీ అధ్యక్షుడు సుంకర అంజిబాబు, ఎంపీటీసీ దెగపాటి హరి రామకృష్ణ, జల్లేపల్లి శివరామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై విశ్వాసం

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై ప్రజల్లో విశ్వాసం వ్యక్తమవుతోందని సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం దళితవాడలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి మేనిఫెస్టో అబద్దాల పుట్ట అని, దీనిపై ప్రజల్లో విశ్వాసం లేదని రాము చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిలకు విజయం చేకూర్చాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మారిశెట్టి శ్రీను, నిక్కర్ నాగేశ్వరరావు, కట్ట రాము, ఏలేటి భాస్కర్, కోడేల్లి అఖిల్, కొనకళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు మండలంలో జోరుగా ప్రచారం

కుక్కునూరు: వైఎస్సార్ సీపీ నాయకులు జోరుగా ప్రచారం జోరందుకుంది. శుక్రవారం వారు కుక్కునూరు, చిరవెల్లి, దామరచర్ల, బెస్తగూడెం, గొమ్ముగూడెం తదితర పంచాయతీల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఐదేళ్లలో పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునిల్‌కుమార్ యాదవ్‌లను గెలిపించాలని, జగనన్నను మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

గిరిజన గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం

బుట్టాయగూడెం: గిరిజన గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రచారం ఊపందుకుంది. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మిని, కారుమూరి సునీల్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతున్నారు. బుట్టాయగూడెం సచివాలయ పరిధిలో పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీటీసీ తెల్లం రమణ, నాయకులు తెల్లం చిన్నారావు, దోరేపల్లి త్రిమూర్తులు, గాడి వెంకటరెడ్డి, కోరం దుర్గారావు, దొండపాటి బాలు, అంబానీ, తదితరులు శుక్రవారం ప్రచారం చేశారు. కొమ్ముగూడెం, మాముళ్ల వారిగూడెంలో సొసైటీ అధ్యక్షుడు కలగర నాని, సర్పంచ్ మడకం రామలక్ష్మి, ఉపసర్పంచ్ రేపాకుల చంద్రం, తదితరులు ప్రచారం చేశారు. రెడ్డిగణపవరం, కోయరాజమండ్రి, రాజానగరం, పులిరామన్నగూడెం, దొరమామిడి గ్రామాల్లోనూ నాయకులు ప్రచారం నిర్వహించారు.

గిరిజనుల అభివృద్ధికి సీఎం జగన్ కృషి

టి.నరసాపురం: గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. టి.నరసాపురం మండలం మల్లుకుంటలో పోలవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మిని కలిసి శుక్రవారం మద్దతు ప్రకటించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను ఖర్చుచేశారని ఆయన వివరించారు. గిరిజనులంతా ఒకే తాటిపైకి వచ్చి రాజ్యలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, సొంగా సందీప్‌కుమార్, కొయ్యలగూడెం మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, కురసం నిరీక్షణరావు తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం : మేనిఫెస్టోతో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు



బుట్టాయగూడెం : కంసాలికుంటలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ వెంకాయమ్మ, సత్యనారాయణ



బుట్టాయగూడెం : కొమ్ముగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు నాని, తదితరులు



టి.నరసాపురం : మల్లుకుంటలో రాజ్యలక్ష్మికి మద్దతు ప్రకటిస్తున్న గుండా సురేంద్ర

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



వృద్ధుడికి బ్రోచర్ అందిస్తున్న నాయకులు

ద్వారకాతిరుమల: ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ద్వారకాతిరుమలలో శుక్రవారం వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గోపాలపురం ఎమ్మెల్యేగా తానేటి వనితను, రాజమండ్రి ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, నాయకులు అచ్యుత ఏసుబాబు, యిమ్మడి నాగు, బొండాడ సాత్యకిరావు, పీవీ బ్రదర్స్, చిలుకూరి చంద్రం, కొల్లి సుబ్బారావు, దూలపల్లి ప్రసాద్, నటికట్టి చిన్న, వెజ్జు వేణు, చిలుకూరి వెంకన్న, రుద్ర శివ, రామాయణం నాగాచారి, పైడిపాటి సత్యనారాయణ, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, ఉప్పల కిషోర్, కంచుం అంజిబాబు, ములకాల పెద్ద పానకాలు, పాడుదోలు రాంబాబు పాల్గొన్నారు.

ముప్పిడి నియామకంపై హర్షం



శ్రీనివాసరావును అభినందిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శిగా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాసరావు నియామకంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెంలో శుక్రవారం శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన్ని పూలమాలలతో సత్కరించి శాలువాతో అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కుక్కల ధర్మరాజు, కౌన్సిలర్ నేకూరి కిషోర్, పాములపర్తి శ్రీనివాసరావు, అడబాల రాంబాబు, వీరవెల్లి సోమేశ్వరరావు, కుద్రు రవి, మొగిలినీడి శ్యామ్, దిరిసి పోము రాజేష్, అక్బర్, జిలాని పాల్గొన్నారు.

కమనీయం.. శ్రీనివాస కల్యాణం

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన లక్ష్మీపురంలోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రీనివాసుని దివ్యకల్యాణ మహోత్సవం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితులు, ఆగమ విద్యార్థుల వేద మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్లను పల్లకి వాహనంలో ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. ఆలయ ఆవరణలోని కల్యాణమండపం వద్దకు తీసుకొచ్చారు. ముందే కల్యాణ మండపంలో విశేషంగా అలంకరించిన వేదికపై స్వామి, అమ్మవార్ల కల్యాణ మూర్తులను ఉంచి అర్చకులు పుష్పాలంకారాలు చేశారు. అర్చకులు, పండితులు నీరాజనాలు సమర్పించి కల్యాణ తంతును ప్రారంభించారు. సుముహూర్త సమయంలో నూతన వధువరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపజేసి, మాంగల్యధారణ, తలంబ్రాల వేడుకలను భక్తుల గోవింద నామస్మరణల నడుమ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ బాబురావు, ఏఈఓ ఆర్.లక్ష్మణస్వామి, సూపరింటెండెంట్ జి.సుబ్రహ్మణ్యం, దేవస్థానం ఎలక్ట్రికల్ డీఈ టి.సూర్యనారాయణ తదితరులున్నారు.



శ్రీనివాసుని కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఈదురుగాలులకు కూలిన చెట్లు

కుక్కునూరు: ఎండ తీవ్రత, వడగాల్పులతో అల్లాడుతోన్న ప్రజలకు శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఉపశమనం లభించింది. సీతారామనగరం గ్రామంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది.

తొలి రోజు 63 మందికి హోం ఓటింగ్

చింతలపూడి : నియోజకవర్గంలో హోం ఓటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, దివ్యాంగులు 120 మందిని గుర్తించగా, తొలిరోజు రోజు 63 మందితో ఓట్లు వేయించినట్టు అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. చింతలపూడి, లింగపాలెం కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాలకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు.



చింతలపూడి నుంచి మండలాలకు బయలుదేరిన పోలింగ్ అధికారులు

14 మందికి హోం ఓటింగ్

జంగారెడ్డిగూడెం రూరల్ / జంగారెడ్డిగూడెం : దేవులపల్లిలో ఒకరు, తిరుమాలపురంలో ముగ్గురు, పంగిడిగూడెంలో ఒకరు, నిమ్మలగూడెంలో ఒకరు, జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎనిమిది మంది (హోం ఓటింగ్) ఓటు హక్కును వినియోగించుకున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణం, మండలంలో మొత్తం 12 దివ్యాంగులు, 13 మంది వృద్ధులు తమ ఇళ్ల వద్దే ఓటు హక్కు వినియోగించునేలా ఏర్పాట్లు చేశామని తహసీల్దార్ స్లీవజోజి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.విజయ్ ప్రసాద్ పాల్గొన్నారు.

వంద శాతం హోం ఓటింగ్

కుక్కునూరు: మండల వ్యాప్తంగా గుర్తించిన తొమ్మిది మందీ తమ ఓటు హక్కును ఇంటి వద్దనే వినియోగించుకున్నారని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ పి.అచ్యుతాకుమారి తెలిపారు.